
సిద్ధమంటున్న సీఎం జగన్‌. పక్కన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్‌

# టంగుటూరు గ్రాండ్‌ సక్సెస్‌

మండుటెండను లెక్క చేయకుండా అభిమాన సంద్రం తరలివచ్చింది. జననేతను కళ్లారా చూసేందుకు ఊరూ వాడా ఉప్పెనలా కదిలివచ్చారు. ఇసుకేస్తే రాలనట్లు టంగుటూరు జనసునామీని తలపించింది. నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులతో టంగుటూరు స్తంభించిపోయింది. పిల్లలు, పెద్దలు, వృద్ధులు జననేతను చూడగానే కేరింతలు కొట్టారు. జై జగన్‌..నినాదంతో ప్రచార సభా ప్రాంగణం మార్మోగిపోయింది. వారి ప్రేమ, ఆప్యాయతల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తడిసిముద్దయ్యారు.

- టంగుటూరు


టంగుటూరు ప్రచార సభకు హాజరైన అశేష జనవాహినిలో ఒక భాగం


సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సురేష్‌


జననేతను చూసేందుకు బారులుతీరిన ప్రజలు


కలిశాం..కొండపి పట్టేద్దాం..


జగనన్న మాస్క్‌తో సంబరం.


ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


అభిమానుల పూలవర్షంలో జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్‌


జగన్‌ మామకు జై కొడుతూ..


ఆకట్టుకున్న యువత నృత్యాలు

## సీఎం జగన్‌తో సంక్షేమ రాజ్యం


గోకులంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల నారాయణ యాదవ్‌


జిల్లెళ్లపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల నారాయణయాదవ్‌

**వెలిగండ్ల:** ఫ్యాను గుర్తుకు ఓటేసి, జగనన్నను మరోసారి సీఎంను చేసుకుంటే సంక్షేమ రాజ్యం వస్తుందని నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ దద్దాల నారాయణ యాదవ్‌ అన్నారు. మండలంలోని గోకులం, మల్లంరాజుపల్లి, జిల్లెళ్లపాడు గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోకులం, జిల్లెళ్లపాడు గ్రామాల్లో దద్దాల నారాయణ యాదవ్‌కు అపూర్వ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్‌ మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటేస్తే సంక్షోభం తప్పదన్నారు. బ్యాలెట్‌ పేపర్‌లో 3వ నెంబర్‌లో ఉన్న వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుంటే ఇంటింటికీ సంక్షేమం అందుతుందన్నారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్‌ రాష్ట్ర చైర్మన్‌ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ బ్యాంక్‌ జిల్లా చైర్మన్‌ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మీ, వైస్‌ ఎంపీపీ తాతపూడి మేరిపుష్ప, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్‌ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ పొల్లా సుబ్రహ్మణ్యం, సింగిల్‌విండో చైర్మన్‌ కాకర్ల వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు పెరుగు మురళీకృష్ణ, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల కృష్ణారెడ్డి, బత్తుల శ్రీనివాస్‌ రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్‌ టి. సురేష్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు వై. నాగూర్‌యాదవ్‌, యెలికె రమణయ్య, రంగారెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వెంకట గురవయ్య, గోనా జేమ్స్‌, టి. నాని, గంజి రవీంద్ర, యెలికె నారాయణ పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన నేతలు


కొండపిలో కోటిలింగయ్య, మురళి ఆధ్వర్యంలో..


జరుగుమల్లి: ద్విచక్రవాహనాల్లో ఉత్సాహంగా..


మర్రిపూడి నుంచి ..


సింగరాయకొండ నుంచి..

**మర్రిపూడి:** టంగుటూరులో నిర్వహించిన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. 21 పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు 200 వాహనాల్లో వెళ్లి జగనన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

**జరుగుమల్లి:** టంగుటూరులో జరిగిన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలం నుంచి నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. సీనియర్‌ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్‌ ఆధ్వర్యంలో వాహనాలు సభకు వెళ్లారు. జేసీఎస్‌ కన్వీనర్‌ తాటికొండరామచంద్రరావు,నాయకులు పాల్గొన్నారు.

**కొండపి(మర్రిపూడి):** టంగుటూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. అన్ని గ్రామాల నుంచి పెత్త ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకుున్ని చూసేందుకు తరలివెళ్లారు.

**సింగరాయకొండ(మర్రిపూడి):** టంగుటూరులో జరిగిన సీఎం ప్రచార సభకు అన్ని గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఆటోలు, మోటారుసైకిళ్లు, ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు. పోలీసులు సింగరాయకొండ నుంచి వాహనాలను వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద ఆపినా అవ్వాతాతలు ఎండను సైతం లెక్కచేయకుండా సభా స్థలి వద్దకు వెళ్లేందుకు సుమారు 2 కిలోమీటర్ల దూరం నడిచివెళ్లారు. డాక్టర్‌ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, సామంతుల రవికుమార్‌రెడ్డి, సోమిశెట్టి సురేష్‌, గాదంశెట్టి గుప్తా, ఆదిపోగు మాలకొండయ్య, ఆదిపోగు దత్తు, మసనం వెంకట్రావు, షేక్‌ కరీం, షేక్‌ పటేల్‌, షేక్‌ సలీంబాషా, రాపూరి ప్రభావతి, పి.పోలమ్మ, యనమల మాధవి, గాలి బుజ్జి, సుదర్శి వెంకట్రావు, కె.హనుమంతరావు, చిడిపోతు కృష్ణారెడ్డి, జి.శ్రీహరిరెడ్డి, చిమట శ్రీను, కేశవరపు కృష్ణారెడ్డి, గోళ్లమూడి అశోక్‌, చిమట తాతయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే సీఎం జగన్‌ లక్ష్యం


గాయంవారిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌ పార్టీ నాయకులు

**హనుమంతునిపాడు:** రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మన సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డిని రాష్ట్రానికి తిరిగి సీఎం చేసేందుకు మనమంత వైఎస్సార్‌ సీపీ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అధిక మేజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గాయం సావిత్రి మండల పార్టీ కన్వీనర్‌ యక్కంటి శ్రీనివాసులరెడ్డి మంగళవారం గ్రామాల్లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌ సీపీ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాలనారాయణ యాదవ్‌, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలిని కోరారు. పలు విభాగాల నేతలు గాయం బలరామిరెడ్డి, రుద్రపాటి శోహ, భవనం క్రిష్టారెడ్డి, వేశపోగు గురుప్రసాదు, కాస్తాల బేబీ, టి.తిరుపతరెడ్డి, మద్ది తిరుపతయ్య, శ్యామల సాంబిరెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌ రెడ్డి, గాయం రామక్రిష్టారెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ఉపసర్పంచ్‌ ఇట్టెం క్రిష్ణ, సేవాదళ్‌ కార్యదర్శి గుంటక రమణారెడ్డి, ఏ. ప్రతాపు, దేవిరెడ్డి వెంకటస్వామి, హనుమంతునిపాడు సర్పంచ్‌ కత్తిరాజారావు, రుద్రపాటి రాజు, కస్తాల బాలాజీ, కలుకూరి చిన్న, షేక్‌ మౌలాలి పాల్గొన్నారు.

## వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంతో పేదలకు మేలు


బోయమడుగుల పంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, జేసీఎస్‌ కన్వీనర్‌, సర్పంచ్‌

**సీఎస్‌పురం(పామూరు):** వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంతోనే పేదలందరికీ మేలు జరుగుతుందని ఇందుకోసం మరోమారు వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డిని మరోమారు సీఎంగా చేసుకుందామని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు అన్నారు. బోయమడుగుల పంచాయతీలో మంగళవారం మాట్లాడుతూ గత టీడీపీ పాలకులు జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాజేస్తే, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా పథకాలను పేదలకు అందించారన్నారు. ప్రచార కార్యక్రమానికి వెళ్లినవారికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. పలు విభాగాల నేతలు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బొర్రాజు రమణయ్య, మేకల బాలుయాదవ్‌, బొట్లా చిరంజీవి, ముడుమాల నారాయణరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, ఇండ్లా బాలయ్య, పులి రామిరెడ్డి, మేడబోయిన ఆటేలయ్య, వాడా లక్ష్మిరెడ్డి, యం గోవర్ధన రాధాకృష్ణ, సంగిశెట్టి వాసు, వేల్పుల నారాయణ, మోరం మొరార్జి, మన్నేపల్లి రవి, నన్నసాని వెంకటేశ్వర్లు, యనమల వెంకటయ్య, చిన్న, మందిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

### వైఎస్సార్‌ సీపీతో సాధికారత

**కనిగిరి రూరల్‌:** మనమంతా సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేసి.. బీసీ వర్గానికి చెందిన దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వివిధ బహుజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పెన్నా వెంకటేశ్వర్లు, కటికల వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్‌ చైర్మన్‌ ఎస్కే అబ్దుల్‌ గఫార్‌, ఏఎంసీ చైర్మన్‌ చింతంగుంట్ల సాల్మన్‌ రాజు, వైస్‌ చైర్మన్‌ మాణిక్యరావు, దాదా కుమారి లక్ష్మి, పద్మావతి మాట్లాడుతూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలోనే సామాజిక సాధికారత జరిగిందన్నారు. పి. వెంకటేశ్వర్లు యాదవ్‌, సీహెచ్‌ బాలగురవయ్య, సి.చిన వెంగయ్య, కె. వెంకటరత్నం, సీహెచ్‌ చిన కాశయ్య, డి చెంచులు, కె. విలియం, కె. గురవయ్య, శిగా కృష్ణారావు, కె. ఓబులేసు, జి. దానయ్యవిద్యా యాదవ్‌, దేవర కొండవసంత్‌ కుమార్‌, దోసపాటి నర్సయ్య, ఎస్కే జిలానీ బాష, చింతం శ్రీనివాసుల యాదవ్‌, ఎస్కే ఖాజా, జి. అబ్రహం లింకన్‌, శ్రీరాం సతీష్‌, డాక్టర్‌ రసూల్‌, బత్తుల వెంకట రమణయ్య, సయ్యద్‌ నాయబ్‌ రసూల్‌, పొద్దుటూరి బాజీ, వేముల శివ, మీరావలి, మండ్లా వెంకటేశ్వర్లు, వంకదారి రాజా, అన్నపురెడ్డి సాయి, రంగయ్య, ఇండ్లా రాయుడు, తోగురు పిచ్చయ్య, ఈర్ల గురవయ్య, పండు, వెంకట్రావ్‌, ఖాశింసా, మదార్‌వలి పాల్గొన్నారు.

### దద్దాల పర్యటన విజయవంతం చేయాలి


మేనిఫెస్టో ఆవిష్కరిస్తున్న నాయకులు

**పీసీపల్లి:** కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ బుధవారం జరుగబోయే దద్దాల నారాయణ యాదవ్‌ పర్యటనను విజయవంతం చేయాలని మండల వైఎస్సార్‌ సీపీ పార్టీ కన్వీనర్‌ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక వైఎస్సార్సీ భవన్‌లో మాట్లాడుతూ బుధవారం ఉదయం 7గంటల నుంచి గుంటుపల్లి పంచాయతీలో ప్రారంభమయ్యే దద్దాల పర్యటన చింతగుంపల్లి, పెదయిర్లపాడు, వెంగళాయపల్లి, వేపగుంపల్లి, మారెళ్ల , మురుగమ్మిల మీదుగా సాగుతుందన్నారు. అనంతరం సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఆవిష్కరించారు. వైఎస్సార్‌ సీపీ సంక్షేమ పాలనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మూలె కొండారెడ్డి, వీరపునేని చెన్నారావు, కోంద్రు నరసింహారావు, రాజేష్‌, బాస్కర్‌ బాబు, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, అడివయ్య, రావి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి..అండగా ఉంటాం


ఎన్నికల ప్రచారంలో మహిళకు కరపత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్‌ కుమార్తె ప్రిస్టి

**సింగరాయకొండ(మర్రిపూడి):** ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌ సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ ప్రిస్టి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌ రోడ్డు, పంచాయతీ ఆఫీసు రోడ్డు, కోదండరామస్వామి దేవస్థానం వీధి, శ్రీ చెట్టు మహాలక్ష్మమ్మ వీధి, మెయిన్‌రోడ్డులో మంత్రి సురేష్‌ కుమార్తె ప్రిస్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి సురేష్‌ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాలను అభివృద్ధి చేశారని, అభివృద్ధే ఆయన సిద్ధాంతమన్నారు. కొండపి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల్లో ఎన్నో సమస్యలు పరిష్కరించారన్నారు. ముఖ్యంగా 30 ఏళ్లుగా ఉన్న కోదండరామస్వామి దేవస్థానం స్థల వివాదాన్ని పరిష్కరించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సింగరాయకొండను మున్సిపాలిటీగా తీర్చిద్దుతారని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కొండపి అభ్యర్థిగా తన తండ్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల కో ఆప్షన్‌ సభ్యుడు షేక్‌ సర్దార్‌, సోమిశెట్టి సురేష్‌, గాదంశెట్టి గుప్తా, గాదంశెట్టి విజయ్‌, వినయ్‌, షేక్‌ పటేల్‌, ఆదాం, పామర్తి మాధవరావు, మసనం వెంకట్రావు, షేక్‌ నియాజ్‌, ఇండ్ల సుజాత, తన్నీరు భారతి, షేక్‌ అల్లా భక్షు, షేక్‌ జానీ భాషా, షేక్‌ కరీం, పి.శ్రీనివాసులరెడ్డి, షేక్‌ సుల్తాన్‌, రవి, తన్నీరువినోద్‌,మట్టా సుబ్బారావు, పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రదాతను మళ్లీ సీఎంగా చేసుకుందాం


పామూరులో ప్రచారం చేస్తున్న ఏఎంసీ వైస్‌ చైర్మన్‌, నాయకులు

**పామూరు:** రాష్ట్రంలో వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆగిపోకుండా కొనసాగేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాలని ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ షేక్‌ చాంద్‌ బాషా, కోఆప్షన్‌ షేక్‌ నాయబ్‌ర సూల్‌ అన్నారు. మంగళవారం పామూరులో వైఎస్సార్‌ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. . టీడీపీ నాయకులు గద్దెనెక్కేందుకు చెప్పే బూటకపు మాటలను నమ్మవద్దని, మరోమారు ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు నానాపాట్లు పడుతున్నారన్నారు. ఫ్యాన్‌ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్‌ దద్దాల నారాయణ యాదవ్‌, ఎంపీగా డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డిలను గెలిపించి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎంపీటీసీ నాయబ్‌ రసూల్‌, షేక్‌ షంషూర్‌, ఈనాడు హాజీ, మీరావలి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం జగనన్నతో సాధ్యం


ఎన్నికల ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, ఇతర నేతలు

**కనిగిరి రూరల్‌:** ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి పాలనలోనే ప్రజా సంక్షేమ పాలన జరిగిందని వైఎస్సార్‌ సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. మండలంలోని నేలటూరి గొల్లపల్లి, పొలవరం పంచాయతీల్లో గడప గడపకు వైఎస్సార్‌ సీపీ ఎన్నికల ప్రచారం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి పరిపాలన చేశారన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్‌ వైఎం సరితారెడ్డి మాట్లాడారు. సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ఇచ్చిన ఒక్క హామీ అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోడి నారాయణరెడ్డి, మునగల బ్రహ్మా రెడ్డి, మూలే గోవిందారెడ్డి, బ్రహ్మారెడ్డి, వైస్‌ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్‌, కోఆప్షన్‌ సభ్యుడు రహీం, వైస్‌ సర్పంచ్‌ అరటి బాబు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు మార్తాల వెంకటేశ్వరరెడ్డి, చింతల చెరువు సూర్యనారాయణ రెడ్డి, శ్రీహరిరెడ్డి, పోలక సిద్దారెడ్డి, సంగన మహేంద్రారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, ద్వారశీల శేషిరెడ్డి, మిట్లా రమేష్‌రెడ్డి, మధు, ముత్యాల సుధాకర్‌ రెడ్డి, చల్లగాలి గురుస్వామి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, శీలం శివారెడ్డి, దాసరి మల్లికార్జున యాదవ్‌, బీరం మల్లికార్జున్‌రెడ్డి, పెద్ద బ్రహ్మయ్య, రవీంద్రారెడ్డి, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.